క॥ అందమునకు నప్సరసయు
ఛందమునకు భారతంబు ♦ జగతినిఁ గాంచన్
మందిరముల టాజిమహాలు
విందులలోఁ బెండ్లివిందు ♦ విందగు రామా. 35

క॥ ఆలిపయింగోపము పసి
బాలునిపైఁ జూపనగు నె; ♦ పాపపుజనకుల్
పాలియ్యలేదు గోవని
ప్రాలేయపు లేగఁగొట్టఁ ♦ బాడియె రామా. 36

క॥ వర్షము కప్పకు హర్షము
వర్షము వర్షమ్ముగోరు ♦ వాహినులిలపై
వర్షము గొఱ్ఱెల కీర్ష్యము
వర్షము క్రిమికీటకాది ♦ పరుషము రామా. 37

క॥ ధనవంతుల కులరాణులె
యనుకూలముగాని వేళ ♦ నగుదురు పేదల్
వనధికళత్రలు వేసవి
నిని కెదురరి వారి వస్త్ర ♦ హీనులు రామా. 38

క॥ ఊరక పాండవులుండిర
గారతఁ బాంచాలిసభనుఁ ♦ గౌరవులీడ్వన్
బారావారము నదులను
సూరుఁడు నింకించుసాదనుఁ ♦ జూడదె రామా. 39

క॥ అక్కఱచుట్టము సుగుణుఁడు
సొక్కక కాపాడువాఁడు ♦ సుగుణుండేపో
పెక్కేటికి మాటలువిను
చుక్కలలోఁ జంద్రుఁడట్లు ♦ సుగుణుఁడు రామా. 40

క॥ కవితనుఁజెప్పఁ దలంచిన
బ్రవిమలముగ విద్యజదువ ♦ వలెనా యరయన్
భువినేమి చదివిచెప్పెను
గవివరుఁడగు గాళిదాసు ♦ కయితము రామా. 41

క॥ కాయలలో వంకాయయు
మాయలలో నక్కమాయ ♦ మహిఁ గొనియాడన్
చాయలలో వెలిచాయయు
రాయలలోఁ దాండ్రపాపఁ ♦ రాయఁడె రామా. 42

క॥ ఊరూరికి నొకరిద్దరు
చారుగుణాధిక్యులుంద్రు ♦ సౌజన్యముతో
నూరికి నొకటియొ రెండో
నూరుండవు మంచినీటి ♦ నూతులు రామా. 43

క॥ పెరవారిని దమవారని
దరికిందగఁజేర్చుచుంద్రు ♦ దయతో వెడఁగుల్
పరభృతములఁ బరభృత్తులు
వెరవునఁగడుఁ గూర్మిఁబెంచి ♦ విడువరె రామా. 44

క॥ బలవంతుల నడుమనిలిచి
బలహీనులు గొప్పబాధ ♦ బడుదురు సుమ్మా
నలుగనె సన్నంపుఁ బెసర
పలుకులు నిరుగళ్ళమధ్యఁ ♦ బడివడిరామా 45

క॥ కాలముఁగని పోవలయును
వేళకు సమకూరుఁ ♦ బనులు విఫలతగాకన్
జాలము జేయుచుఁ బోయిన
సీలిచ్చిన రైలుబండి ♦ చిక్కదురామా 46

క॥ బాటను నొంటరి నడువకుఁ
బూటకపున్ మాటలాడఁ ♦ బోకుము సభలోన్
బోటికి నర్థము నొసఁగకు
పోటీలకు ముందు నడువఁ ♦ బూనకురామా. 47

క॥ ప్రాముఖ్యము ప్రతినరునకు
సామము ప్రతికార్యయత్న ♦ సఫలితమునకై
పామరులకు లోఁబడి తా
నేమము నెరవేర్పవలయు ♦ నేర్పుగ రామా. 48

క॥ సరసులు విరసులు నొకరుగఁ
బురుషులు గనుపించుచుంద్రు ♦ బుద్ధిని నొకటే
నయరఁగ జున్నును వెన్నయుఁ
బెఱవర్ణముగాక రుచుల ♦ వేఱగురామా. 49

క॥ తాపసులులేని వనమును
భూపాలుఁడులేని గొప్ప ♦ భూభాగంబున్
దీపములేని గృహంబును
బ్రాపగు శశిలేని మిన్ను ♦ రమ్యమె రామా. 50

క॥ మేలనగు నర్థము వ్యర్థము
మాలిన్యము గలిగినట్టి ♦ మనుజుని చెంతన్
జాలఁగ వెలిఁగెడు రత్నము
నేలను నున్నంతఁదడవు ♦ నెసఁగను రామా. 51

క॥ పుడమిని మెత్తనివాఁడై
కడఁగినఁ బీనాసివృత్తిఁ ♦ గరుగండేపో
తడయక వెన్నయు మృదువై
కడువడి నలయగ్ని గాని ♦ కరుగదు రామా. 52

క॥ ఈడును జోడగుఁ బెండిలి
వేడుకతో ముచ్చటౌను ♦ బిరబిరఁజూడన్
నాడల కృష్ణుఁడు రుక్మిణి
యాడిన బెండ్లిపు దలతు ♦ రందఱు రామా. 53

క॥ భుజబలశౌర్యాకరస
ద్ధ్వజనీచయు మేటి ధాటి ♦ పాటవమున నే
విజయము ఘటించి రాజులు
ద్విజులను సేవించినారు ♦ ద్విజులై రామా॥ 54

కం॥ విధియే ప్్రధానమనియును
గధలెన్నియొ కానుపించు ♦ ఖండింపంగా
పృధివిహరిశ్చంద్ర నృపతి
విధిచేఁగులకాంతఁ జంప ♦ నెఱిసఁనురామా. 55

క॥ ఓటమిపాటుల? గవికి
వాటిల్లును గవితజేతఁ ♦ బరమపదంబుల్
ఊటఁగల బావికెందుకు
నీటికినై యూత దిగులు ♦ నెక్కొనిరామా. 56

క॥ విద్యయెసంగును విలసిత
సద్యశములు రాజభాగ్య ♦ సరసత్వంబుల్
ఖద్యోతంబగు తేజము
సద్యోవిఖ్యాత మోక్ష ♦ సంపదరామా. 57

క॥ ప్రపగేహపు జనసంతతి
నిపుణత ఘనవంతులగుట ♦ నిక్కముధరలోఁ
విపులఁపు వర్షంబునిడెడు
నెపమున ఘనమయ్యెమేఘ ♦ నికరమురామా. 58

క॥ ప్రారంభముఁజేసి పిదప
వారింపక పట్టుదలను ♦ పదలరు ప్రముఖుల్
బోరునఁ గడుధీరతచేఁ
బారంగదుఁడైనవాఁడు ♦ పార్థుఁడురామా 59

క॥ తనకున్ మాలినధర్మము
దనరగఁ జేయంగరాదు ♦ తద్దయు వేడ్కన్
వినుభూపతిబలి మించిన
ఘనదానముఁ జేసిచెడియెఁ ♦ గదరా రామా. 60

క॥ సుమతిం గని మంచి జనుఁడు
విమలాకృతి సంచరింప ♦ వెరపేటికోకో
యమలఁపు మిన్నేటిజలము
తమకమున సెడిపోక పాఱుఁ ♦ దవ్వులరామా. 61

క॥ నరునకు ధైర్యము ద్రవ్యము
వరుసగఁ దడవున్న నీతి ♦ బాధలు తొలఁగున్
గురుభక్తియు క్షమ శాంతము
పురుషులకుం బరమునిచ్చుఁ ♦ బొల్పుగరామా. 62

క॥ విద్యాధనముం గొనుమా
హృద్యంబగు డెందములకు ♦ నింపలరంగా
సద్యోగము సద్యోగము
విద్యుత్కీర్తులు ఘటించు ♦ వినురారామా. 63

క॥ ఆవుల నిఱ్ఱులఁ జంపుచుఁ
బావురమని మ్రింగు బులులు ♦ వనములనుండెన్
గోవుల గోసెడిక్రూరులు
దీవుల యందున్న మేలు ♦ తిరముగరామా. 64

క॥ సంకర వర్ణంబైననుఁ
బొంకఁపు సద్విద్యయుండ ♦ బొరవుండదు గా
పంకమునన్ జనియించిన
పంకజములు గౌరవంబుఁ ♦ బడయవె రామా. 65

క॥ ఉదయమున లేచి పురుషుఁడు
ముదమునఁ దనభార్యనైనఁ ♦ బుష్పమునైనన్
గుదురగు హయమును నైననుఁ
గదియం జూడంగఁ గల్గుఁ ♦ గలుములు రామా. 66

క॥ అంగననమ్మఁగ బోకుము
సంగరమున ముందు కాలు ♦ సాపకుసుమ్మీ
మంగలిపొత్తున కరుగకు
సంగడిలేకుండ దిగకు ♦ జలములరామా. 67

క॥ అందము చందము ప్రాజ్యత
బొందుగ నొకఁడొందుఁ బూర్వ ♦ పుణ్యము కతనన్
గ్రందుగ గులాబిపుష్పము
సుందరమును గంధమందెఁ ♦ జూడర! రామా. 68

క॥ సిరిగలిగినంత వఱకుం
బరులే పరమాప్త బంధు ♦ వర్గము గాఁగా
అరయుగ మధుమక్షికములు
పెరదేనెగలంత వఱకు ♦ విడువవు రామా. 69

క॥ శాంతము తన చెంతను నా
సాంతముగలిగియున్న ♦ సరివచ్చుఁబనుల్
సుంతయు గోపముఁ జెందని
వింతస్వాంతుఁడు యయాతి ♦ వినరా రామా. 70

క॥ ప్రజలకు మోక్షక్రమమిడి
ఋజుపథమున నేలినట్టి ♦ రుక్మాంగదుఁడే
నిజమైన రాజతలఁకన్
నిజబాంధవు లెందుకపుడు ♦ నిజముగ రామా. 71

క॥ పతిభక్తి మెండుగాఁ గల
సతులిల రక్షించుచుండ్రు ♦ చక్కఁగఁబతులన్
గతివశమునఁ జనిపోయిన
పతినిఁ సావిత్రిప్రోచెఁ ♦ బ్రాఘిగ రామా. 72

క॥ సుగుణులయెడ గుణహీనులు
పొగులుచుఁ బైపైకి దుమికి ♦ పోరిచత్తురుగా
రగిలెడు దీపంబు పయిం
దగులుచు మృతినొందు మిడుత ♦ దండులురామా. 73

క॥ హరుఁడైన ధాతయైనను
పురుషోత్తముఁడైనఁ గాని ♦ పూర్ణానుమతిన్
సరిరాఁయియ్యఁగ సకలము
పరగన్ గురుఁడిచ్చినట్లు ♦ పరులకురామా. 74

క॥ పరమ సుశీలావళిలో
శిరమును మోదించి పతిని • సేవించెదునా
తరుణీమణి దమయంతియు
సిరి ద్రౌపది చంద్రమతియు • చెప్పఁగ రామా. 75

క॥ ప్రభు పట్టి ప్రౌఢుఁడయినను
సభలో నియ్యోగిలేక • జరుగదు; వద్దా?
విభవంపు లక్ష్మి గళమునఁ
బ్రభగల మణిహార తరళ • మండము రామా. 76

క॥ చేయఁగ సత్సహవాసము
జాయగ నొగి వచ్చుచుండు • సంపదలిలలోఁ
బాయని మైత్రిఁ గుచేలుఁడు
జేయఁగ శ్రీకృష్ణుఁడిచ్చె • సిరివడి రామా. 77

క॥ ఆచారము నడుగంటి దు
రాచారము ప్రబలినపుడు • నతిశీఘ్రముగా
హాహాటంబున్న ప్రచా
రాచార్యులఁ గూర్పవలయు • నభిరతి రామా. 78

క॥ ధనమును మానముఁ బ్రాణముఁ
దనదేశవిముక్తి కొఱకు • దానంబిడి తా
ననుదినము బాటుపడఁగన్
ఘనుఁడై విలసిల్లుగాంధి • కరణిన్ రామా. 79

క॥ ఓర్పునకుండగు భూరమ
తీర్పునకుండగినవాఁడు ♦ త్రిభువన విభుఁడే
మార్పునకుఁ గాని పురుషుఁడు
నేర్పునకున్ మోక గాంధి ♦ నిజమురరామా. 80

క॥ చీకటిఁ బాపెడు వెలుతురు
ప్రాకటముగ నబ్ధిదాటు ♦ పడవలు మఱియున్
బాకాది ప్రభఁగంటెను
జేకొని ప్రజఁబ్రోచువాఁడు ♦ శ్రేష్ఠుఁడురా రామా. 81

క॥ మాతాపిత సుతుఁడైనహో
సీతాపతి పేరుమఱచి ♦ చెడఁదిరుగు నెపో
ఘాతకుఁడగు ఘంటాసుర
పాతకుఁడే ముక్తిఁజెంది ♦ భాసిలెరా రామా. 82

క॥ వెలఁగలిగిన సలిలంబులు
నలుపగుఁ గలహంస బిండ్లు ♦ నగమంతమునుల్
వెలయాలి సద్గుణంబులు
కలనైనం గాంచఁబోము ♦ గదరా రామా. 83

క॥ ధనికులఁ గూనీకేసులో
గనుఁగొని విడిపించు చంద్రు ♦ కత మెయ్యదియో
అనలము పూరిండ్లనడుమఁ
పెనువగు లోగిండ్లఁజూచి ♦ విడచునురా రామా. 84

క॥ చేఁజారకు మాటనకుము
పూజారుల కొంపకడకుఁ ♦ బోకుర యెవ్వడున్
బాజారులఁ గ ఁదినగకు
రాజుల పొడిమాటనమ్మ ♦ దాశరరామా. 85

క॥ ఉపకారము ప్రతిమనుజుఁడు
విపులముగాఁ జేయవలయు ♦ వేగిరపడుచున్
ఉపకార మొకటి సల్పిన
జపతపములు నూర్లుగాని ♦ సాటియెరామా 86

క॥ లోకోపకారమునకై
తాకుందక ప్రాణమియ్యఁ ♦ దగునీధరలోన్
వాకొనఁదగు త్యాగంబునఁ
దేకువతోనిడె దధీచి ♦ దేహమురామా. 87

క॥ ఫలితము గలదని యాత్రలు
సలలితమగుఁ బత్తివీడి ♦ జరుపుదురు జనుల్
గలవని పత్రంబులతో
సలుపవె తీర్థములు పక్షి ♦ జాలమురామా. 88

క॥ తనతల్లి బానిసత్వము
మనసిడి పోగొట్టువాఁడు ♦ మాతకు సుతుఁడౌ
వినత కటువైన తేయుఁడు
దనరఁగఁ దొలగించె మాతృ ♦ దాస్యమురామా. 89

క॥ పరకాంతలఁ దల్లులవలెఁ
బరధనమును మట్టివలెనుఁ ♦ బాటించుచుదాఁ
బరులకుఁ దనకును భేదము
పరికింపఁగఁ బరముగద్దు ♦ పరగన్ రామా. 90

క॥ ఎంతయుఁ దగునే లలితుల
కాంతలవిడనాడి వారకాంతలఁగూడన్
జెంతంగల చింతామణిఁ
జింతించక గవ్వఁగొనుటె ♦ చెచ్చెర రామా. 91

క॥ ధనవంతుఁడు నతిశాంతుఁడుఁ
గానమున భాసిల్ల నొప్పు ♦ గుణ సమ్ముండై
కోవిసారము సురసాలము
గనుపించడకువగ నెమ్మి ♦ గాంచఁగ రామా. 92

క॥ ప్రాపంచక సౌఖ్యమ్ములు
భూపాలురకైనఁగాని ♦ బుద్బుదములె కాన్
ప్రాపున నిపుడమిజనులు
తాపసవరు లంటఁగొనుట ♦ తగునా రామా. 93

క॥ పల్లెత్తుమాట మీరరు
కల్లుం ద్రావఁగఁబోరు ♦ కాసంతేనిన్
బెల్లునఁ గోపముఁ బూనరు
సల్లలితులు శూద్రులేని ♦ జగతిన్ రామా. 94

క॥ బీదలసాదలఁ బ్రోచెను
సాదరమగు నాత్మమార్గ ♦ సాధనములవే
పాదుగ నెలకొల్పవలయు
మేదుర గంభీరదీక్ష ♦ మేదినిరామా. 95

క॥ చీమలు దోమలు మొదలుగ
భూమింగల ప్రాణికోటి ♦ పొల్పుగఁదానై
ధామమున వెలుఁగు దేవునిఁ
బ్రేముడిజ్ఞానమునఁ గనుట ♦ శ్రేయమురామా. 96

క॥ సహజంపు భక్తి కవచము
వహియించిన యట్టిభక్తి ♦ పసునకుఁ గొనువా
అహరహముఁ దాడనంబుల
మహిలోఁ గమఠంబు భీతి ♦ మసలునెరామా. 97

కం॥ కైకొందురు యాచనచే
రూకలు మాన్యములు మఱియు ♦ రుచిరాంబరముల్
చేకొనచేర్తురు స్వర్గము
లోకానసులోకలోక ♦ లోకనరామా. 98

కం॥ పురుగులఁ గప్పలు, గప్పల
నురగంబులు, నురగములను ♦ నురుతరగరుడుల్
గరుడులఁ గ్రూరకిరాతులు
ధరపై సమయించుటెల్లఁ ♦ దథ్యమురామా. 99

కం॥ తల్పము పైఁగన సొంపగు
దల్పము లేకున్న మేటి ♦ ధామము సున్నా
బల్పగు బున్నాగుపయిం
బొల్పగుఁ బున్నాగు లేమి ♦ బొల్పే! రామా. 100

కం॥ నారాయణునాదిగురుని
సారెకు నామదిదలంచి ♦ సలలితభక్తిన్
ధీరుఁడగు గురువర్యుఁ
గూరిమిసలరంగరాజుఁ ♦ గొల్తును రామా. 101

కం॥ భారద్వాజస గోత్రుఁడు
వారకనుతయాజ్ఞవల్క్య ♦ వంశోద్భవుఁడున్
ధారుణి రామయపుత్రుఁడు
నోరగూర భుజంగరావు ♦ నుడివెను రామా. 102

కం॥ రామా రామా యనునీ
నామము పద్యాంతమందు ♦ నయముగ నెపుడున్
వేమఱు జనులుపఠించిన
ఝామము దురితంబుఁ దొలఁగుఁ ♦ క్షణములొ రామా

సంపూర్ణము.

కలివిలాపము.

BY

V. BHUJANGAROW.

సీ॥ పంజాబునకుఁ బోయి ♦ పరగియుండెదనన్నఁ
జరచి పంజాబేసం ♦ జాతో గొట్టు
బొంబాయిఁజేరి నే ♦ భోగమొందెదనన్న
శౌకతాలి మహాత్ము ♦ ఢాకగలదు
పడమటి దేశాన ♦ వసియింతుననుకొన్న
మాపిళాల్ చేతిలో ♦ మరణమగును
దక్షిణ దేశాన ♦ దనరియుండెదనన్న
గుప్తయేయక్కడఁ ♦ గుదిరియుండె
చీరాల చిన్నది ♦ చెంగియుండెదనన్న
గోపాలుడే బాబా ♦ కోలనేయు
గుంటూరుఁ జూడగాఁ ♦ గుదరైనదనుకొన్న
వెంకటప్పయ్యయే ♦ వెలసియుండె
మన్యమన్యముఁ జేరి ♦ మనవచ్చుననుకొన్నఁ
దివిరి ప్రకాశుడే ♦ తిరుగుచుండెఁ
గలకత్తఁ జేరితిఁ ♦ గఱవు లేదనుకొంటి
దాసు నాకక్కడ ♦ దాపరించెఁ

గీ॥ నెటులఁబోవుదు నాకు నిం ♦ కేది తెరవు?
పెక్కునందల వత్సరాల్ ♦ బీరుపోకఁ
నన్ని విధముల సౌఖ్యము ♦ లందినట్టి
కలిమహారాజునకు వచ్చెఁ ♦ బ్రళయమిపుడు.

మ॥ నలరాజున్ విలపింపఁ జేసితివి భూ ♦ నాథున్ హరిశ్చంద్రుఁగా
నలఁబంపించితిఁ బంచపాండవుల న ♦ న్యాయంబుగాఁ జెడ్డబా
ధలఁబెట్టించితి, జీవరాశివణకన్ ♦ దర్పంబుజూపెట్టితిన్
దలపంగన్ దుడకెట్టి దుర్గతికి సం ♦ తాపించి, పోనుంటివో.

చం॥ పరమదయాకరుల్ విమల భాసురశీలురు నాత్మబంధువుల్
సురుచిరధీర సారతర ♦ శూరశిఖామణులెంతో ధీనుతుల్
పరగు పరోపకారులు ప్ర ♦ భావ గుణోన్నతులీ కళాత్మ బం
ధురతర హైందవుల్ గడకు ♦ దుర్ఘటకార్యముఁ బూనుటొప్పునే?

గీ॥ ఉపకృతుల్ జేసిసౌఖ్యమ్ము ♦ లొనరఁగూర్చి
వేగవిద్యాభి వృద్ధిఁగా ♦ వించిప్రబల
రిపుభయమ్మునుఁ బాపి సం ♦ ప్రీతిఁ బ్రోచుఁ
బ్రాజ్యరాజ్యంబు లొడయ్యెఁ ♦ బ్రజలకిప్పుడు.

Printed at the
Rajatha Printing Works,
Tenali.

13682